May - 2023

ABN
ఆంధ్రజ్యోతి

స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయండి

జపకేమాత్ గురించి వివరిస్తున్న కేవికే శాస్త్రవేత్త శ్రీనివాస్

Date: 01/05/2023, Edition: TIRUPATI(TIRUPATI DISTRICT), Page: 9
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

రేణిగుంట, న్యూస్‌టుడే: వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు చెప్పిన రాస్ కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు

ప్రశ్న జవాబు

ప్రశ్న: ఈ సీజన్‌లో సాగు చేయడానికి అనువైన రాగి రకాలు తెలపండి, యాజమాన్యం గురించి తెలియజేయగలరు?

-నాగేశ్వరరాజు, రైతు, కార్వేటినగరం

జవాబు: తిరుమల, వకుళ, సప్తగిరి, ఇంద్రావతి రకాలు. 105 నుంచి 120 రోజుల పంట కాలం. అగ్గి తెగులు తట్టుకొని ఎకరాకు 14-16 క్వింటాళ్లు దిగుబడినిస్తాయి. ఇంద్రావతి రకం అధిక పోషకాలు కలిగి ఉంటుంది. రాగి పంటను జూన్ మొదటి వారం నుంచి జులై రెండో వారం వరకు విత్తుకోవచ్చు. 2.5 కిలోల విత్తనాన్ని 5 సెంట్లలో నారు పెంచి ఎకరాలో నాటు కోవాలి. వెదజల్లే పద్ధతిలో ఎకరాకు 4 కిలోల విత్తనం అవసరమౌతుంది. కిలో విత్తనానికి 2 గ్రాములు ట్రైకోడెర్మా జోల్ కలిపి విత్తన శుద్ధి చేసినట్లైయితే అగ్గి తెగులు రాకుండా చూడవచ్చు. ఆఖరి దుక్కిలో 4 టన్నుల పశువుల ఎరువు వేసుకోవాలి. అలాగే ఎకరాకు 50 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 20 కిలోల పొటాష్ వేసుకోవాలి.

– డాక్టర్ ఎస్.శ్రీనివాసులు, ప్రధాన శాస్త్రవేత్త, రాస్ కేవీకే

Date : 16/05/2023 EditionName : ANDHRA PRADESH(TIRUPATI) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

రేణిగుంట, న్యూస్‌టుడే
రైతులు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలకు రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపిన సమాధానం.

ప్రశ్న జవాబు

ప్రశ్న: నల్లలో కొత్త రకాలు, యాజమాన్యం గురించి తెలియజేయగలరు? **- బాబూజీ, రైతు, నింద్ర మండలం**

జవాబు: ఏపీకే 04 రకం, 85-90 రోజుల పంట కాలం. పెద్ద కంకి తెగులు, అగ్గి తెగులు, గింజ మాగాను తట్టుకుంటుంది. ఎకరాకు 10-12 కిలోల విత్తనం సరిపోతుంది.

యాజమాన్యం: ప్రస్తుతం తొలకరి వర్షాలు పడగానే వేలు సిద్ధం చేసుకుని విత్తుకోవాలి. ఎకరాకు 1.5 నుంచి 2.0 కిలోల విత్తనం సరిపోతుంది. ఇందులో 2 శాతం తడి ప్రాంతంలో విత్తనాలను 10 నిమిషాలు నానబెట్టడం ద్వారా ఎర్రటి రోగాన్ని తగ్గిస్తే కలిగిన ప్రయోజనం తొలగించవచ్చు. ఆఖరి దుక్కిలో 4 టన్నుల పశువుల ఎరువు వేసుకోవాలి. ఎకరాకు 50 కిలోల యూరియా, 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 15 కిలోల పొటాష్ వేసుకోవాలి.

- డాక్టర్ శ్రీనివాసులు, రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త

Date : 02/05/2023 EditionName : ANDHRA PRADESH(TIRUPATI) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

ప్రశ్న జవాబు

- రాగల గుర్రప్ప, రైతు

రేణిగుంట: వ్యవసాయంలో రైతులు అడిగిన ప్రశ్నలకు రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు సమాధానం చెప్పారు.

ప్రశ్న: పండ్ల తోటలకు మట్టి నమూనాలు సేకరించే విధానం తెలపగలరు? **- పురుషోత్తంనాయుడు, తిరుపతి గ్రామీణ మండలం**

జవాబు: పంటను బట్టి 3 నుంచి 6 అడుగుల లోతుకు గుంత తవ్వి, ప్రతి అడుగుకు కొంత మట్టి సేకరించి భూసార పరీక్షకు పంపాలి. ఈ సమయంలో కింది లోతు నుంచి మట్టి నమూనాను తీసి తర్వాత పైపొరల నుంచి మట్టిని సేకరిస్తే మట్టి కింద మట్టితో కలవకుండా ఉంటుంది. ఈ క్రమంలో ఏదైనా గట్టి పొరలు ఉన్నట్లయితే వాటి లోతు, లక్షణాలపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. నమూనాను సేకరించిన మట్టిని బాగా నీడలో గాలికి ఆరబెట్టి మంచి ప్లాస్టిక్ బ్యాగులో లేదా గుడ్డ సంచిలో నింపి పంపాలి.

Date : 23/05/2023 EditionName : ANDHRA PRADESH(CHITTOOR.) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

ప్రశ్న జవాబు

రేణిగుంట, న్యూస్‌టుడే: వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాస్ కేవీకే శాస్త్ర వేత్త సుధాకర్ చెప్పిన సమాధానాలు..

ప్రశ్న: మామిడి పండు అయ్యే సమయానికి పండు ఈగ ఆశిస్తుంది ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

- హరికృష్ణ, రైతు, వడమాలపేట

జవాబు: ఎకరాకు 6 నుంచి 8 పండు ఈగ ఎర్రబుట్టలను ఏర్పాటు చేసుకోవాలి. రాలిపోయిన కాయలను ఎప్పటి కప్పుడు సేకరించి నాశనం చేయాలి. దీంతో వీటి ఉధృతిని తగ్గించుకోవచ్చు.

- సుధాకర్, శాస్త్రవేత్త, రాస్ కేవీకే, రేణిగుంట మండలం

Date : 09/05/2023 EditionName : ANDHRA PRADESH(TIRUPATI) PageNo : 02

తిరుపతి డివిజన్

రాస్ కెవికె వారి చిరుధాన్యాల ప్రదర్శన క్షేత్రాలు

నింద్ర,మే 23 ప్రభాతవార్త :

రాస్ కృషి విజ్ఞాన కేంద్రం తిరుపతి వారు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి న్యూఢిల్లి వారి సహకారంతో అంతర్జాతీయ చిరుధాన్యం సంవత్సరం 2023 సందర్భంగా సజ్జ,రాగులలో ప్రదర్శనా క్షేత్రాలను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ప్రధాన శాస్త్రవేత్త,హెడ్ రాస్ కెవికె తిరుపతి వారు రైతులతో చిరుధాన్యాల ప్రాముఖ్యత వాటి సాగు గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు.ప్రధర్శన క్షేత్రాలనునిమిత్తంసజ్జరకంఎబివి04,రారకాలుతిరుమల ఇంద్రావతి రకాల విత్తనాలను అత్తూరు,ఆగరంపేట గ్రామం రైతులకు పంపిని చేసారు.కార్యక్రమంలో భాగంగా వాటి సాగు మొళకువలు గురించి శాస్త్రవేత్తలు వివరించారు.పశువైద్య శాస్త్రవేత్త డాక్టర్ అనుప ఈవేసవి కాలంలో పశువులు,పాడిలో వచ్చే వివద వ్యాదులు వాటి నివారణ చర్యలు గురించి రైతులకు వివరించారు.ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసులు,డాక్టర్ దివ్య,అనుప,గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రభావతి,సుధాకర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

కబడీ టోర్న మెంట్ విజేత నింద్ర